



# కరపత్రం

SINCE 2014

శుక్రవారం జనవరి 3 2025 | సంపుటి :0 | సంచిక : 83 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


## 'రైతు భరోసా'పై కమిటీల పేరుతో కాలయాపన



కౌలు రైతులు, రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని భాజపా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు.

2 లో

## ఆ మార్గంలో మెట్రో పనులు ఎప్పటిలోపు పూర్తి చేస్తారు?: కేపీ వివేకానంద



2 లో

# జనవరి 5 నుంచి రైతు భరోసా దరఖాస్తులు స్వీకరణ?





హైదరాబాద్: రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, బ, ా విం వరివింతి పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది.

రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న ప్రభుత్వం.. నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై చర్చించింది.

# భారాస ప్రభుత్వం రాష్ట్ర ఖజానా ఖాళీ చేసింది: మంత్రి పొన్నం

**స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు.**




కోహెడ: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు. సిద్దిపేట జిల్లా కోహెడలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం రూ.30 వేల కోట్లు కేటాయించామన్నారు. నేటి కేబినెట్ సబ్ కమిటీలో రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటామన్నారు.

సంక్రాంతికి రైతు భరోసా, త్వరలోనే కొత్త రేషన్ కార్డులు వస్తాయని చెప్పారు. భారాస ప్రభుత్వం రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిందని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు పారదర్శకంగా ఉంటుందని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు..

## తిరుపతన్న బెయిల్ పిటిషన్‌పై సుప్రీంలో విచారణ



దిల్లీ: తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీ తిరుపతన్న బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ కోటేశ్వర్ సింగ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున న్యాయవాది సిద్దార్థ లూథ్రా వాదనలు వినిపించారు. తిరుపతన్న ప్రధాన నిందితుడని తెలిపారు. రాజకీయ నేతల ఆదేశాల మేరకు అందరి ఫోన్లను ట్యాప్ చేశారని, హైకోర్టు జడ్జిల ఫోన్లు కూడా ఇందులో ఉన్నాయని చెప్పారు.

2లో

# రైతు భరోసాకు షరతులా..?

## సీఎం రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం



- రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వంకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.
- రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు.
- దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు.

ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషరతుగా రైతులందరికీ రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం నాడు తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిన విషయాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత ఇంకెన్ని దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడుతారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు.

కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారని అన్నారు.

రైతు భరోసాకు షరతులు,

2లో

## సీఎంఆర్ కళాశాల ఘటన.. విచారణకు ఆదేశించిన మహిళా కమిషన్




మేడ్చల్: మేడ్చల్‌లోని కండ్లకోయ సీఎంఆర్ మహిళా కళాశాల వసతిగృహంలోని బాత్‌రూంలో దృశ్యాలను చిత్రీకరించారని బుధవారం విద్యార్థినులు ధర్నాకు దిగిన విషయం తెలిసిందే. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగంలోకి దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర మహిళా కమిషన్.. విచారణకు ఆదేశించింది. వెంటనే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని హైదరాబాద్ సీపీని ఆదేశించింది. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఇప్పటికే ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకొని వారి సెల్‌ఫోన్లను పరిశీలిస్తున్నారు.

## అర్జున అవార్డుకు ఎంపికైన తెలుగు రాష్ట్రాల క్రీడాకారులు




హైదరాబాద్: జాతీయ క్రీడా పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. నలుగురికి భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న, 32 అర్జున అవార్డులు, 5 ద్రోణాచార్య అవార్డులను కేంద్రం ప్రకటించింది. అర్జున పురస్కారాలు దక్కించుకున్నవారిలో 17మంది పారా అథ్లెట్స్ ఉండటం విశేషం. అర్జున అవార్డులు అందుకున్న వారిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు క్రీడాకారులు ఉన్నారు. విశాఖకు చెందిన రన్నర్ జ్యోతి యర్రాజీ, వరంగల్ జిల్లాకు చెందిన పారా అథ్లెట్ జీవాంజి దీప్తి ఎంపికయ్యారు.

# సంపాదకీయం

## సామాజిక వైవిధ్యంలో జీవన సౌందర్యం

తబలా మేస్ట్రో జాకిర్ హుస్సేన్ ఇటీవల మరణించిన తరువాత ఆయనకు సంబంధించిన ఒక పాత విడియో క్లిప్ సామాజిక మాధ్యమాలలో మళ్లీ కనిపిస్తోంది. అందులో ఆయన తన తండ్రి, సుప్రసిద్ధ హిందుస్థానీ సంగీతకారుడు అల్లా రఖా చెప్పిన కొన్ని మాటలను గుర్తు చేసుకున్నారు: 'నేను చదువుల తల్లి సరస్వతిని, ప్రథమ పూజ్యుడు వినాయకుడిని ఆరాధిస్తుంటాను. వారు నా ఉపాధ్యాయులు'. విశేషంగా ఆకట్టుకునే, అంతకంటే ఆసక్తికరమైన ఈ విలువైన వాక్కులు మతనిష్ఠాపరుడు, దైవ భీతుడు అయిన ఒక ముస్లిం మతస్తుడివి. మన భారతావనిలో శతాబ్దాలుగా హిందువులు, ముస్లింల మధ్య సమున్నత సాంస్కృతిక సమ్మేళనాన్ని సూచిస్తున్న మాటలు అవి. అంతేకాదు, ఒక స్పష్టమైన మనోవైఖరిని అవి వ్యక్తం చేస్తున్నాయి. 'గంగా%-%జముని' తెహ్‌జీబ్ (సంప్రదాయం)గా ఆ విశిష్ట మనోవైఖరి మన ప్రజల జీవన రీతుల్లో ప్రతిబింబిస్తోంది.

గంగా%-%జముని సంప్రదాయం ఒక సంయుక్త లేదా ఉమ్మడి సంస్కృతిని పరివేష్టించి ఉన్న సంప్రదాయమే 'గంగా%-%జముని'. మతసహిష్ణుత, ఒక సాంస్కృతిక వారసత్వ భాగస్వామ్యానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సంకీర్ణ సంస్కృతి అది. మన సంగీతం, లలితకళలు, వాస్తురీతులు, వంటకాలలో అది నిండుగా కనిపిస్తుంది. అయితే దేశ విభజన బీభత్సాలు, వాటి చేదు జ్ఞాపకాలు, ఇటీవలి కాలంలో సంకుచితమైపోయిన సామాజిక దృక్పథాల నేపథ్యంలో 'గంగా-జముని' సంప్రదాయం గత కాలం గురించి ఒక జ్ఞాపకంగా మాత్రమే మిగిలిపోతోంది! వివిధ చింతనా ధోరణుల సమన్వయాన్ని, మన సంప్రదాయ సహనం, సమైక్యతా స్ఫూర్తిని మనం ఉద్దేశపూర్వకంగానే తిరస్కరిస్తున్నామా? అదే నిజమైన పక్షంలో మన సామాజిక జీవన రీతులలో సువ్యక్తమవుతున్న సంక్లిష్ట మత, సాంస్కృతిక, భాషా పరమైన వైవిధ్యాలను ఎలా సమన్వయం చేసుకోగలుగుతాం?

క్రీ.శ. 712లో సింధ్ ప్రాంతంపై అరబ్‌ల దండయాత్రతో ఇస్లాం భారతావనిలోకి ప్రవేశించింది. మొగల్ చక్రవర్తుల కాలంలో ఆ కొత్త మతం మన దేశంలో విస్తృతంగా వ్యాపించింది. ఇస్లాంను స్వీకరించిన వారిలో అత్యధికులు కుల వ్యవస్థ అన్యాయాలు, దురాగతాలను తప్పించుకునేందుకై బలవంతంగానో లేదా స్వచ్ఛందంగానో ఆ మతంలో చేరినవారే. క్రైస్తవ భారతీయులు తమ చరిత్ర సెయింట్ థామస్ కేరళలో అడుగిడిన నాటి నుంచి ప్రారంభమవుతుందని విశ్వసిస్తారు క్రీ.శ 52లో సెయింట్ థామస్ మలబారు ప్రాంతంలోని యూదులను క్రైస్తవంలో చేరేలా ప్రేరేపించి మన దేశంలో క్రైస్తవం నెలకొనేందుకు, వర్ధిల్లేందుకు దోహదం చేశారని భావిస్తారు. చరిత్ర పరిణామ క్రమంలోని వేర్వేరు దశలలో యూదు, పార్శీ, బహాయీ మతస్తులు మన దేశానికి శరణార్థులుగా వచ్చి, ఆ తరువాత స్వేచ్ఛగా తమ మతాలను విస్తరింప జేసుకుని వర్ధిల్లుతున్నారు.మన తీరాలకు క్రైస్తవం, ఇస్లాం వచ్చిన శతాబ్దాల తరువాత భారతదేశ జనాభా మతాల వారీగా ఇలా ఉంది: హిందువులు 79.8 శాతంబీ ముస్లింలు 14.2 శాతం, క్రైస్తవులు 2.3 శాతం. ఇప్పుడు అన్ని మతాల వారిలోను సంతానోత్పత్తి రేట్లు పడిపోతున్నాయి. వాస్తవ పరిస్థితి ఇదయితే కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించుతున్న కారణంగా హిందూ జనాభా తగ్గిపోతోందని, అదే సమయంలో ఆ పద్ధతులను పాటించని కొన్ని ఇతర మతాల వారి సంఖ్య గణనీయంగా ఎదుగుతుందని, ఇది ఇలాగే కొనసాగిన పక్షంలో హిందువులు తమ జన్మ భూమిలోనే మైనారిటీలు అయిపోతారనే వాదన ఒకటి గట్టిగా విన్పిస్తోంది. ఇది ప్రజలను తప్పుదోవ పట్టించడమే. అంతేకాదు చాలా ప్రమాదకరమైన భయాందోళనలను రగుల్కొల్పే వాదన.1996లో అమెరికా సామాజిక శాస్త్రవేత్త శామ్యూల్ హంటింగ్టన్ 'నాగరికతల సంఘర్షణ' అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ప్రపంచం భవిష్యత్తులో నాగరికత ప్రాతిపదికన విభజితమైపోతుందని, భావజాలాల మధ్య కాకుండా, మౌలికంగా విభిన్నమైన మతాలు, సంస్కృతుల మధ్య సంఘర్షణలు ప్రజ్వరిల్లుతాయనేది ఆ సిద్ధాంత సారం మరి బహుళ సంస్కృతులు, మతాలు ఉన్న భారతదేశమే హంటింగ్టన్ ప్రమాదకర జోస్యం నిజమయ్యేందుకు అత్యధిక అవకాశమున్న నెలవుగా కనిపిస్తోంది.వైవిధ్యాన్ని ఆదరిస్తూ సహన భావాన్ని పెంపొందించడంలోను, ఆర్థికంగా, సాంస్కృతికంగా పరస్పర సంబంధాలను ప్రోత్సహించడంలోనూ భారత ప్రజాస్వామ్యం ఇంతవరకూ సత్ఫలితాలను సాధించింది. సమస్త భారత పౌరులకూ సాపేక్షంగా శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు అవి విశేషంగా దోహదం చేశాయి. మరి హంటింగ్టన్ ప్రతిపాదన ప్రకారం అనివార్యమైన హిందూ, ఇస్లామిక్ నాగరికతల సంఘర్షణను భారత్ అధిగమించగలదా? కాలమే నిర్ణయిస్తుంది. అయితే కొన్ని వాస్తవాలను నిశితంగా పరిశీలిద్దాం.గత ప్రభుత్వాలు స్వార్థ ప్రయోజనాల కోసం మైనారిటీ మతస్తులను బుజ్జగించాయి. తద్వారా ఎన్నికలలో ప్రయోజనం పొందాయి. అయితే ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు. పూర్తిగా విరుద్ధమైన పరిస్థితులు ఉన్నాయి. బుజ్జగింపులు ఏ మాత్రం లేకపోగా మైనారిటీ మతాలవారు తీవ్ర వివక్షకు, బెదిరింపులకు గురవుతున్నారు. వారి ఆరాధనా మందిరాలపై దాడులు జరుగుతున్నాయి. నివాస గృహాలు కూల్చివేయబడుతున్నాయి. అంతే కాకుండా మైనారిటీ వర్గాలవారు ఆర్థికంగా, సామాజికంగా వెలివేతకు గురవుతున్నారు. హంతక ముఠాలు చెలరేగిపోతున్నాయి. ఇవి, మైనారిటీ మతస్తులు నేడు ఎదుర్కొంటున్న కష్టనష్టాల్లో కొన్ని మాత్రమే. కొంతమంది మతాచార్యులు, పాలక వర్గాల పెద్దలు ముస్లింలు, క్రైస్తవుల పట్ల విద్వేషాన్ని పనిగట్టుకుని రెచ్చగొడుతున్నారు. ప్రభుత్వాలు ఉపేక్ష వహిస్తున్నాయి, మీడియా మౌనం పాటిస్తోంది. ఇది చోటుచేసుకుంటున్న విపత్కర పరిణామాలకు మౌన అంగీకారమా కుల మతాల ప్రాతిపదికన ప్రజలను విభజించే కుటిల రాజకీయాలు పెచ్చరిల్లుతున్నాయని మన ఎన్నికల చరిత్ర స్పష్టం చేస్తోంది. మరి మతపరమైన విభజనలు మన జాతీయ భద్రతను పటిష్ఠం చేస్తాయా లేక బలహీనపరుస్తాయా? జాతీయ ప్రయోజనాల కంటే ఎన్నికలలో గెలుపే ప్రాధాన్యం పొందనున్నదా? రాజకీయ అధికారం కోసం ఆచరిస్తున్న ఈ నీతిబాహ్య రాజకీయాలు అంతిమంగా మన సామాజిక ఐక్యతను తీవ్రంగా దెబ్బతీసే వినాశనకరమైన ఉద్రికత్తలు, హింసాకాండకు దారితీసే అవకాశం ఎంతైనా ఉన్నది. అటువంటి పరిస్థితి వాటిల్లితే అది జాతి భద్రతపై తప్పక ప్రతికూల ప్రభావం చూపగలదు. దేశ భద్రతకు 'రెండున్నర ఫ్రంట్'ల్లో యుద్ధం చేయవలసివచ్చే అగత్యమేర్పడనున్నదని మన సైనికాధికారులు సూచించడం గమనార్హం. 'రెండు ఫ్రంట్'లు మన ఇరుగుపొరుగున ఉన్న శత్రువుల నుంచి యుద్ధ ముప్పు నెదుర్కోవడానికి సంబధించినవన్నది స్పష్టం. నిర్దిష్టంగా తెలియని 'సగం ఫ్రంట్' సామాజిక సమైక్యత విచ్ఛిన్నమవడం వల్ల వాటిల్లే ముప్పు. ఇది కూడా సరిహద్దుల్లో యుద్ధం వలే ప్రమాదకరమైనది. మత దురభిమానాల కారణంగా తలెత్తే జగడాలు ఇప్పటికే తీవ్రంగా ఉన్న నక్సల్స్ తిరుగుబాటు, కశ్మీర్‌లో ఉగ్రవాదం, మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండకు తోడైతే జనితమయ్యే మొత్తం ముప్పుతో మన జాతీయ భద్రతకు మున్నెన్నడూ లేని సవాళ్లు ఎదురవుతాయి. చారిత్రకంగా మన దేశం తరచు విదేశీ దురాక్రమణలకు గురికావడానికి ప్రధాన కారణం మన సమాజంలో అంతర్గత ఐక్యత లోపించడమే కాదూ? దీనికి తోడు మన పాలకులు సంకుచిత ప్రయోజనాలను విడనాడి సమైక్యంగా ఆక్రమణకు వచ్చిన పరాయి సైన్యాలను ఎదుర్కోవడంలో విఫలమయ్యారు ప్రపంచంలోని ఇతర దేశాలలో గారిబాల్డి, బిస్మార్క్‌ల నుంచి టిటో, మండేలా దాకా జాతి నిర్మాతలుగా గౌరవాదరాలు పొందుతున్నారు. భిన్న తెగలు, మతాలకు చెందిన ప్రజలను సమైక్యపరిచి వారిని ఒక జాతిగా రూపొందించినందునే ఆ మహానాయకులు ఆ సమున్నత గుర్తింపునకు అర్హులయ్యారు. మన వర్తమాన రాజకీయ నాయకులకు విశేష ప్రజాదరణ ఉన్నది. ఎన్నికలలో తమకు అను కూలంగా తిరుగులేని ప్రజా తీర్పులు పొందుతున్నారు. 'చారిత్రక దురాగతాల'పై ప్రతీకారం తీర్చుకోవాలన్న అహేతుక వాదనలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని మలిచే శక్తి సామర్థ్యాలు నేటి రాజకీయ నాయకులకు ఉన్నాయి.

## ఎమ్మెల్సీ కవిత వీటికి జవాబు చెప్పి ధర్నా చేయాలి..

### టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్




10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ బీసీలను వంచించడమే కాకుండా, వారికి న్యాయంగా అందాల్సిన నిధులను ఏ ఒక్క సంవత్సరంలో కూడా ఖర్చు చేయకుండా వారిని నిట్టనిలువునా ముంచింది.ఇప్పుడు అధికారం పోయిన తర్వాత బీసీలపై కపట ప్రేమ చూపుతూ కల్వకుంట్ల కుటుంబం వారిపై మొసలికన్నీరు కారుస్తోంది.బీసీలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ మాత్రమే చేయగలదు. అధికారం పోయిన తర్వాత బీఆర్ఎస్ కు బీసీలు గుర్తుకొచ్చారు.స్థానిక ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసి వారి గొంతు కోసింది బీఆర్ఎస్.లిక్కర్ స్కాంలో మరకంటించుకున్న ఎమ్మెల్సీ కవిత దాన్ని పోగొట్టుకోవడంతో పాటు బీఆర్ఎస్ పార్టీలో ఆమెకు ప్రాధాన్యత తగ్గడంతో ఎటూ పాలుపోని ఆమె రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం ఇప్పుడు బీసీల పేరిట కపట నాటకం మొదలుపెట్టారు.అందులో భాగంగానే ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న ధర్నా కార్యక్రమం. విజ్ఞుల్కైన బీసీలు ఈ కుట్రలను గమనించి బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ తరఫున కోరుతున్నాం.కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేస్తుందనడానికి నిదర్శనం నన్ను తెలంగాణ అధ్యక్షులుగా నియమించడమే. అంతేకాక రాష్ట్ర క్యాబినెట్లో బీసీలకు అధిక ప్రాధాన్యతిచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదే..మీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీ నేతను ఏర్పాటు చేయడం సాధ్యపడుతుందా..? గత మీ ప్రభుత్వ హయాంలో మంత్రులుగా బీసీలకు ఎంత ప్రాధాన్యతిచ్చారో బహిరంగ రహస్యమే. మీ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కిన మీరు ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంది. బీసీల పేరుతో ధర్నా చేయాలని నిర్ణయించిన మీకు టీపీసీసీ అధ్యక్షులుగా నేను కొన్ని ప్రశ్నలను సంధిస్తున్నాను. మీరు వీటికి సరైన సమాధానం చెబుతారని ఆశిస్తున్నాను. 1) కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రస్తుతమున్న రిజర్వేషన్లను 23 శాతం నుండి 42 శాతానికి పెంచడం కోసం చర్యలు తీసుకొని, అందులో భాగంగా సమగ్ర కుటుంబ సర్వే చేపడుతున్నందుకు మీరు ధర్నా చేస్తున్నారా..?2) బీసీలకు రిజర్వేషన్లు పెంచడం ద్వారా పంచాయతీలు, మున్సిపాల్టీల్లో కొత్తగా 23,973 మంది బీసీలకు ప్రాతినిధ్యం లభించే అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టినందుకు ధర్నా చేస్తున్నారా..? 3) స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు చర్యలు చేపడుతున్నందుకు ధర్నా చేస్తున్నారా..?4) స్థానిక సంస్థల్లో బీసీలకు కల్పించాల్సిన రిజర్వేషన్ల శాతాన్ని నిర్ధారించడానికి గాను ప్రజా ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో కమిటీని నియమించినందుకు ధర్నా చేస్తున్నారా..? 5) జనాభా ప్రాతిపదికన బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం జరిగేందుకు రాష్ట్రంలో కులగణన చేపట్టినందుకు ధర్నా చేస్తున్నారా..? 6) గత బీఆర్ఎస్ పాలనతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సంక్షేమ బడ్జెట్ను 2971.32 కోట్ల రూపాయలకు పెంచినందుకు ధర్నా చేస్తున్నారా..? 7) కాంగ్రెస్ ప్రభుత్వం గీతన్నల ఆవేదనను గుర్తించి తాడి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ధర్నా చేస్తున్నారా..?8) గీతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం కాటమయ్య రక్షణ కార్మక్రమాన్ని ప్రారంభించినందుకు ధర్నా చేస్తున్నారా..?

9) బీసీ సామాజిక వర్గానికి సంబంధించి 10 సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేసినందుకు ధర్నా చేస్తున్నారా..?

10) ఎమ్బీసీ కార్పొరేషన్కు రూ.400 కోట్లు కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా..?

11) మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల్లోని వివిధ విభాగాల్లో 5136 మంది ఉద్యోగులను నూతనంగా నియమించినందుకు ధర్నా చేస్తున్నారా..?

12) బీసీ హాస్టళ్లకు పక్కా భవనాల నిర్మాణాల్లో భాగంగా ఇప్పటికే 20 నిర్మాణాలకు కోసం 100 కోట్ల రూపాయలను కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా..?

13) గురుకులాల్లో డైట్ కాస్మోటిక్ చార్జీలు 40 శాతానికి పెంచినందుకు ధర్నా చేస్తున్నారా..?

14) 28 యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ స్కూల్స్ నూతనంగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నందుకు ధర్నా చేస్తున్నారా..?

15) బీసీ కార్పొరేషన్ కు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 73 కోట్ల రూపాయలను కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా..?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో, వారికి మరింత ప్రయోజనకరంగా ఉండేలా సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి ధర్నా చేపట్టడం దురదృష్టకరం.

బీసీల అభివృద్ధి కోసం పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన చర్యలు, ప్రస్తుతం ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన చర్యలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని నేను కవితను బీఆర్ ఎస్ నేతలను సవాలు చేస్తున్నాను.

## 'రైతు భరోసా'పై కమిటీల పేరుతో కాలయాపన

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కౌలు రైతులు, రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని భాజపా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

"రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామన్నారు. గతేడాది డిసెంబరు 28 నాటికే ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదు? రైతులను ఆదుకునే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? రైతు కూలీలకు ఆర్థిక భరోసా దక్కకుండా అడ్డుకుంటున్నదెవరు?బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు కానీ, ఇప్పటివరకు ఇవ్వలేదు. 15 లక్షల మంది రైతు కూలీలకు రూ.900 కోట్లు ఇస్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించినా ఇప్పటికీ ఇవ్వలేదు. రైతు భరోసాపై సబ్ కమిటీ వేసి 5 నెలలు గడచినా.. విధివిధానాలు ఖరారు చేయలేదు. ఈ నెల 4న జరిగే కేబినెట్ భేటీలో రైతు భరోసాపై తుది నిర్ణయం తీసుకోవాలని భాజపా డిమాండ్ చేస్తోంది" అని మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

## ఆ మార్గంలో మెట్రో పనులు ఎప్పటిలోపు పూర్తి చేస్తారు?: కేపీ వివేకానంద

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్ మార్గంలోనే సీఎం రేవంత్‌రెడ్డి నడవక తప్పదని భారాస ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. మేడ్చల్, శామీర్‌పేట్ వరకు మెట్రోమార్గం పొడిగిస్తూ సీఎం చేసిన ప్రకటనతో అది రుజువైందని వ్యాఖ్యానించారు. మెట్రో విషయంలోనే కాదని.. జలవనరులు, విద్యుత్ శాఖలోనూ కేసీఆర్ చూపిన మార్గంలో ముందుకు వెళ్లాల్సిందేనన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

మేడ్చల్, శామీర్‌పేట వరకు మెట్రో మార్గం పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం ప్రజల విజయమని వివేకానంద అన్నారు. ఈ మార్గాల్లో పనులను మొదటి ప్రాధాన్యంగా పెట్టుకుని పూర్తిచేయాలని కోరారు. ఎప్పటిలోపు పూర్తి చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయదుర్గం నుంచి శంషాబాద్‌కు ప్రారంభమైన పనులను రద్దు చేశారని ఆక్షేపించారు. ఆ పనులు మళ్లీ మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పనులు రద్దు చేసినప్పుడే అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించామన్నారు. సైంటిఫిక్‌గా స్టడీ చేసి పనులు ప్రారంభించిన మెట్రో రూట్‌ను రద్దు చేయొద్దని కోరామని చెప్పారు. ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన చేసి ఏడాది కావొస్తున్నా.. ఇప్పటివరకు తట్టెడు మట్టి కూడా వేయలేదని విమర్శించారు.

## హాస్టల్ పిల్లల కోసం 35 దుప్పట్లు అందజేత... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, జనవరి-02:

**జిల్లాలోని ప్రభుత్వ హాస్టల్స్ లో చదివే పిల్లల కోసం 35 దుప్పట్లను పంచాయతీ శాఖ అందించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.**

**గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆధ్వర్యంలో డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.**

**నూతన సంవత్సరం సందర్భంగా పదివేల రూపాయల విలువచేసే 35 దుప్పట్లను జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో డివిజనల్ పంచాయతీ అధికారి మండల పంచాయతీ అధికారుల బృందం హాస్టల్స్ లో చదివే పిల్లలకు అందించాలని కోరుతూ కలెక్టర్ కు అందజేయడం జరిగింది.**

**నూతన సంవత్సరంలో హాస్టల్ పిల్లల కోసం 35 దుప్పట్లు అందజేత...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



జిల్లాలోని ప్రభుత్వ హాస్టల్స్ లో చదివే పిల్లల కోసం 35 దుప్పట్లను పంచాయతీ శాఖ అందించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆధ్వర్యంలో డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా పదివేల రూపాయల విలువచేసే 35 దుప్పట్లను జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో డివిజనల్ పంచాయతీ అధికారి మండల పంచాయతీ అధికారుల బృందం హాస్టల్స్ లో చదివే పిల్లలకు అందించాలని కోరుతూ కలెక్టర్ కు అందజేయడం జరిగింది. నూతన సంవత్సరంలో పంచాయతీ శాఖ మరింత ఉత్సాహవంతంగా పనిచేస్తూ గ్రామాలను అభివృద్ధి దిశలో నడిపించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారులు వేణుగోపాల్, సతీష్, మండల పంచాయతీ అధికారులు సుదర్శన్, సమ్మిరెడ్డి ,అనిల్ రెడ్డి, రమేష్ ,వేణుమాధవ్, షబ్బీర్ పాష, ఆరిఫ్ పాషా, ఫయాజ్ అలీ ,కిరణ్ ,గోవర్ధన్, ఉమేష్, శేషయ్య సూరి, భాస్కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదగా కొత్త క్యాలెండర్ ఆవిష్కరణ

2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఆవిష్కరించారు.ఆలేరు ఎమ్మెల్యే తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నూతన సంవత్సర క్యాలెండర్ ఏర్పాటు చేయడం జరిగింది.



## PAC చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ గారికి ఆంగ్ల నూతన సంవత్సరం 2025 శుభాకాంక్షల వెల్లువ



శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి 2025 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు – గౌరవ PAC చైర్మన్ శ్రీ అరెకపూడి గాంధీ ఆంగ్ల నూతన సంవత్సరం 2025 సందర్భంగా గౌరవ PAC చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కొండాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు చాంద్ పాషా మరియు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా PAC చైర్మన్ గాంధీ గారు మాట్లాడుతూ ప్రజలందరూ గత సంవత్సరాన్ని స్మరించుకుంటూ నూతన సంవత్సరంలోకి అడిగిడుతూ ఈ నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలు మరియు విజయాలు చేకూరి, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు. ? ?ఈ 2025 ఆంగ్ల నూతనసంవత్సర కాలంలో మీరు నిత్యనూతన ఉత్సహం తో, చిరునవ్వుతో ఉండాలని , మీ జీవితాల్లో కొత్త వెలుగు నింపాలని, మీరు చేయబోయే ప్రతీ కార్యం లో మీకు విజయం సిద్ధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ ?మీకు? మీ కుటుంబసభ్యులకు 2025 ఆంగ్ల ?నూతన సంవత్సర శుభాకంక్షాలు తెలియచేస్తున్నాను అని గౌరవ PAC చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ గారు తెలియచేసారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కి 19 డివిజన్ నేతల కృతజ్ఞతలు...

కరీంనగర్ పట్టణం 19 డివిజన్ పరిధిలో నాయి బ్రాహ్మణ కుల సంఘ భవనం వద్ద బోర్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు స్థానిక నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో 19 డివిజన్ కార్పొరేటర్ ఎదుల్ల రాజశేఖర్, పొన్నాల రాము, ఎడమ సాయికృష్ణ రెడ్డి, అవదుర్తి సాయికుమార్, నాయి బ్రాహ్మణ గౌరవాధ్యక్షులు శ్రీరాముల ఎల్లయ్య, సవనపెల్లి ఆనందం, ముత్యాల లక్ష్మాన్, గుంజపడుగు మురళీకృష్ణ, తూముల రవి దొంతి అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# అయోధ్య ప్రపంచ రికార్డ్

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

ఒక్కరోజే 2 లక్షల మంది దర్శనంతో అయోధ్య రామమందిరం ప్రపంచ రికార్డు సృష్టించింది.న్యూ ఇయర్ వేళ అయోధ్య నిండుగా భక్త జనం తో కోట కిట లాడింది. ఒక్కరోజే 2 లక్షల మంది శ్రీరామ చంద్ర మూర్తిని దర్శించుకున్నారని, ఇది ప్రపంచ రికార్డ్ గా నిలిచిపోతుందని ఆలయ నిర్వాహకులు వెల్లడించారు.కొత్త ఏడాది రోజు దాదాపుగా ప్రతీ ఒక్కరూ గుడులకు వెళ్తుంటారు. ముందురోజు రాత్రి ఎలాంటి పార్టీ చేసుకున్నా సరే జనవరి 1వ తేదీ రోజు కచ్చితంగా ఆలయాలకు వెళ్లి దేవుడి దర్శనం చేసుకుంటూ ఉంటారు.ఈ ఏడాది కూడా ఇలాగే జరగ్గా.. అయోధ్య రామ మందిరానికి లక్షలాదిమంది భక్తులు వెళ్లారు. మొత్తం 2 లక్షల మంది



ఒక్కరోజే అయోధ్య రామయ్యను దర్శించుకున్నారు. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం. ఈ ఏడాది కూడా ఇలాగే చేశారు అనేక మంది భక్తులు. ముఖ్యంగా దేశ ప్రజలంతా జీవితంలో ఒక్కసారైనా చూడాలనుకునే అయోధ్య రామ మందిరానికి న్యూ ఇయర్ వేళ భక్తులు పోటెత్తారు.ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలో కొలువు దీరిన బాల రాముడిని చూసేందుకు.. నూతన సంవత్సరం వేళ లక్షలాది మంది వెళ్లారు. ఒక రోజు, రెండ్రోజుల ముందుగానే అయోధ్య చేరుకుని.. జనవరి 1వ తేదీ నాడు ఉదయమే రామాలయానికి వెళ్లారు. ప్రత్యేకమైన రోజు కావడం.. అందరూ అదే రోజు స్వామి వారిని దర్శించుకోవాలనుకోవడంతో.. ఆలయ ప్రాంగణం అంతా కిక్కిరిసిపోయింది.ముఖ్యంగా ఆలయ ఆవరణ అంతా భక్తులతో నిండిపోయింది. కేవలం గుడిలోనే కాకుండా.. బయట ఉన్న గేటు నుంచి రెండు కిలో మీటర్ల మేర క్యూ లైన్ ఏర్పడింది.

**కేవలం 15 నిమిషాలు మాత్రమే ఆలయం మూసివేత్న**

ముఖ్యంగా రామాలయం జన్మభూమి మఠం నుంచి హనుమాన్ గర్హి ఆలయ మలుపు వరకు రోడ్డంతా భక్తులతో నిండిపోయింది. జై శ్రీరామ్ నాదాలతో అయోధ్య మార్మోగింది విపరీతమైన చలి ఉన్నా, చన్నీటి స్నానాలు చేసి మరీ ఉదయం 3 గంటల నుంచే భక్తులు క్యూ కట్టారు.పగటి పూట స్వామి వారికి భోజనం పెట్టేందుకు కేవలం 15 నిమిషాలు మాత్రమే గుడిని మూసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఇక క్యూలైన్లలో ఉన్న భక్తులంతా దర్శనం చేసుకునే వారికి రాత్రి దాటిపోయిందన్నారు.ఇలా ఒక్కరోజులోనే మొత్తం 2 లక్షల మంది ఆ బాల రాముడి దర్శనం చేసుకున్నారని ఆలయ నిర్వాహకులు వివరించారు.

**– ది ఆర్గనైజర్ సౌజన్యంతో**

# పెండింగ్ డి.ఎ లను ప్రకటించండి

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ డి.ఎ లను వెంటనే ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ రావికంటి పవన్ కుమార్ మరియు స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ గంగుల రణధీర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.2025 జనవరి వరకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు డి.ఏ లను బాకీ పడిందని, వీటిని తక్షణం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని టిఆర్టిఎఫ్ నాయకులు కోరారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం





పూర్తయినా కూడా ఇంతవరకు డి.ఎ ల ప్రకటనపై మౌనం వహించడం సరికాదని, రాష్ట్రంలోని లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధ్యాయులు పెండింగ్ డి.ఎ ల కోసం ఎదురుచూస్తున్నారని పవన్ కుమార్ మరియు రణధీర్ లు అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వెంటనే పెండింగ్ డీ.ఏ లను మంజూరు చేయాలని టిఆర్టిఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో టిఆర్టిఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుంగూరి సురేష్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, విజయానందరావు, తూడూరి సతీష్ గౌడ్, కోరుట్ల రాజ్ కుమార్, మంచి కట్ల లక్ష్మీకాంతం, సిరాజ్, సమియొద్దీన్, జి భుమేశ్వర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఘనంగా హెూంగార్డును సన్మానించిన మెట్పల్లి డి.ఎస్.పి.

**కరపత్రం ప్రతినిధి,మెట్ పల్లి, జనవరి 2.**

జగిత్యాల జిల్లా మెట్పల్లి సర్కిల్ పరిధిలోని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హెూంగార్డులను గురువారం మెట్పల్లి డి.ఎస్.పి రాములు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో గత ఏడు సంవత్సరాలుగా హెూంగార్డుగా విధులు నిర్వహించి జనవరి 1న పదవీ విరమణ పొందిన హెూంగార్డు అంతయ్య సేవలు మరువలేనివని ఈ సందర్భంగా డి.ఎస్.పి రాములు అన్నారు. డి ఎస్పీ రాములు చేతుల మీదుగా అంతయ్యను శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. ఈ సమావేశం లో మెట్పల్లి డి.ఎస్.పి రాములు, మెట్టుపల్లి సీఐ నీ రాంజన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 6వ డివిజన్ సప్తగిరి కాలనీ ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం..

**-వర్షాకాలం సమస్యలను అధిగమిస్తాం**
**-రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్**

**కరపత్రం రామగుండం జనవరి, 02:**

రామగుండం కార్పొరేషన్ 6వ డివిజన్ గోదావరిఖని సప్తగిరి కాలనీ లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కార్పొరేషన్ ఇన్చార్జ్ కమిషనర్, అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి పలు అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు సప్తగిరి కాలనీలో కోటి 20 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు అదేవిధంగా ఒక కోటి 30 లక్షలతో ఓపెన్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి వర్షాకాలంలో తీవ్రమైన వానలు వస్తే ఈ ప్రాంతంలోని ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారని అన్నారు అయితే ఈ సారి వర్షాలు పడ్డ అలాంటి సమస్యలు తలెత్తకుండా పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టి ఇబ్బందులు



లేకుండా చేస్తామన్నారు. డివిజన్ లో కనీస సదుపాయాలు రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, మంచినీటి అన్ని రకాల అభివృద్ధి పనులు చేస్తామని హామీ ఇచ్చారు. వర్షాకాలంలో వచ్చే సమస్యలను ఈమారు అధిగమిస్తామని ప్రజలకు ధైర్యం చెప్పారు.అక్కడి ప్రజలను ఆత్మీయంగా కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్థానిక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచనలు, సలహాలతో ఈ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధిలోకి తీసుకువస్తామని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించడంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తామన్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కోట్లాది రూపాయల నిధులు తెప్పించి ఈ ప్రాంతాన్ని సుందరీకరణగా చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజలు ఉన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయి ప్రదేశాలు.

**కరపత్రం ప్రతినిధి, మెట్ పల్లి, జనవరి 2.**

మెట్ పల్లి పట్టణంలోని పలు వార్డులలో అభివృద్ధి పనుల దృశ్య, లైన్ లో కొమ్మలు కొట్టడం దృష్ట్యా శుక్రవారం నాడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెట్పల్లి టౌన్ రెండు ఏఈ రవి గురువారం రణం ప్రతినిధితో అన్నారు. పట్టణంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని రవి అన్నాడు. పట్టణంలోని క్లబ్, కళానగర్, దోబి ఘాట్, సుల్తాన్ పుర, రామ్ నగర్, ఆదర్శనగర్, పోలీస్ స్టేషన్, సంగం హాస్పిటల్ , ప్రియదర్శిని కాలనీ, డీసీఎంఎస్, న్యూ బస్టాండ్, కేడిసిసి బ్యాంక్, హెచ్ పి పెట్రోల్ బంక్ మొదలగు ఏరియాలో పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. ప్రజలు సహకరించగలరని కోరారు.

## రైతు కూలీలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్..



**కరపత్రం రామగుండం జనవరి, 02:**

పాలకుర్తి మండలంలోని తక్కలపల్లి, కొత్తపల్లి, కుక్కలాగూడూర్ గ్రామాల్లోని వరి పొలంలో నాట్లు వేస్తున్న రైతు కూలీలని కలుస్తూ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ నూతన సంవత్సరంలో వారికి ఆ దేవుని ఆశీస్సులు ఉండి సుఖ సంతోషాలతో ఉండాలని ఏదైనా సమస్య ఉంటే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకురావాలని కోరుకోవడం జరిగింది.

# ఘనంగా వాగ్దేవి హంగామా

**కరపత్రం న్యూస్ కరీంనగర్,:: జనవరి, 1**

వాగ్దేవి వనితా క్లబ్ కరీంనగర్ ఆధ్వర్యంలో భగత్ నగర్ లోని భగవతి పాఠశాలలో వాగ్దేవి హంగామా పేరుతో జరిగిన ప్రత్యేక కార్యక్రమం అందరినీ అలరించింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా జిల్లా గవర్నర్ జంధ్యం మాధవి, ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆవునూరి శివ లీల, మునిపల్లి ఫణిత , చకిలం స్వప్న తదితరులు హాజరయ్యారు. క్లబ్ అధ్యక్షురాలు మాడిశెట్టి ఉమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం తొలుత జ్యోతి ప్రజ్వలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా గవర్నర్ జంధ్యం మాధవి మాట్లాడుతూ తక్కువ కాలంలో వాగ్దేవి క్లబ్ 80 పైగా కార్యక్రమాలు నిర్వహించి అందరి ప్రశంసలు పొందింది అని కొనియాడారు. క్లబ్ అధ్యక్షురాలు మాడిశెట్టి ఉమాదేవి మాట్లాడుతూ ప్రస్తుత కార్యవర్గం




ఆధ్వర్యంలో అందరి సహకారంతో చేసిన కార్యక్రమాలు విజయవంతమయ్యాయని తెలిపారు. ఇందులో క్లబ్ సభ్యులందరికీ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆర్కెస్ట్రా అందరినీ అలరించింది. సంఘం రాధాకృష్ణ శిష్య బృందం చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి సౌజన్యం సమకూర్చిన రాఘవేంద్ర హాస్పిటల్ నిర్వాహకుడు డాక్టర్ శరత్ ను క్లబ్ సభ్యులందరూ ఘనంగా సన్మానించారు.కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని క్లబ్ సభ్యులందరూ ఆనందంగా నృత్యాలు చేశారు క్లబ్బు వైస్ ప్రెసిడెంట్ విశాల, క్లబ్ జాయింట్ సెక్రటరీ హారిని, రాజమణి, రూపశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన...

**కరపత్రం బోధన్ జనవరి 02..**



జాతీయ రహదారి మాసోత్సవాలలో భాగంగా బోధన్ పట్టణంలోని లయోల పాఠశాలలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో బోధన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్ చేయరాదన్నారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. సంవత్సరానికి 6లక్షల మంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని ఇది చాలా భాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ వెంకటనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ రామారావు మరణం బాధాకరం...

**- భౌతిక కాయాన్ని సందర్శించి, అంత్యక్రియలో పాల్గొన్న నేతలు..**

**- రైతు, ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు రామారావు..**



**కరపత్రం శంకరపట్నం జనవరి 2**
రామారావు మృతి చాలా బాధాకరమని నాయకులు మృతి సమాచారం తెలుసుకొని మృతదేహాన్ని సందర్శించి, మృతి గల కారణాలు అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, అంత్యక్రియలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షులు రామారావు మాట్లాడారు.
కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని వన్నారం గ్రామ పంచాయతి మాజీ సర్పంచ్ పోలాడి రామారావు మరణం బాధాకరమని, 78 సంవత్సరాల రామారావు ప్రజాసేవలో 1980 నుండి నేటి వరకు ప్రజలకు సేవలందించారని, రామారావు సేవలను కొనియాడి, ఆయన కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా మాజీ చైర్మన్ జీ.వి రామకృష్ణారావు, మాజీ ఎం ఎల్ సి నారాదాసు లక్ష్మణ్ రావు . మండల బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, శంకర పట్నం మండల అధ్యక్షుడు గంట మహిపాల్, పోలాడిరామారావు , గ్రామ మాజీ సర్పంచ్ లు బాకారపు శ్రీనివాస్, మద్దెల లక్మయ్య, మాజీ ఎంపీటీసీలు తాళ్లపల్లి రాములు, గంగుల రవి, ఆకుల నర్సింగా రావు, బండ సంపత్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జనవరి 2**

డిప్యూటీ డి ఎం హెచ్వో డాక్టర్ చందు జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులను (రిషిక పిల్లల హాస్పిటల్, వనిత స్కిన్ క్లినిక్) ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వార్డులను ఫార్మసీ రూములను తనిఖీ జరిపి ఆసుపత్రుల్లో అందుతున్న సేవలు గురించి ఆరా తీశారు. రోగులకు సరైన సౌకర్యాలు కల్పించాలని వారికి ఎటువంటి గురి చేయకుండా ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించకూడ, నిబంధనలకు లోబడి వైద్యం అందించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆసుపత్రి ప్రతినిధులను హెచ్చరించారు. అనంతరం ధర్మారంలోని పల్లె దవాఖానను తనిఖీ చేశారు. వార్డులో నిర్వహిస్తున్న టీబీ నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. టిబి నిక్షయ్ శివిర్ కార్యక్రమాలు తప్పనిసరిగా చేయాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.సమయపాలన పాటించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని ఒకవేళ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ విజయ్ కుమార్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్,డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ అరుణ, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి,ల్యాబ్ సూపర్వైజర్ చదువు కిరణ్, ఏఎన్ఎం కవిత తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు లబ్ధిదారులకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో చెక్కులు అందజేత

**కరపత్రం రామగిరి ప్రతినిధి, జనవరి 2.**
తెలంగాణ రాష్ట్ర ఐట & పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని నియోజకవర్గంలోని 443 చెక్కుల గాను సీఎంఆర్ఎఫ్ 288 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 155 చెక్కులు మంథని మండలం/టౌన్ కళ్యాణ లక్ష్మి (53), రామగిరి మండలం కళ్యాణ లక్ష్మి (38), ముత్తారం మండలం కళ్యాణ లక్ష్మి (64), లబ్ధిదారులకు, మంథని నియోజకవర్గంలోని సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాటారం మండలం (20), మహా ముత్తారం మండలం (11), మహదేవ్ పూర్ మండలం (11),మలహార్ రావు మండలం (40), పలిమెల మండలం (1), మంథని మండలం (75), ముత్తారం మండలం (33), రామగిరి మండలం (36), కమాన్పూర్ మండలం (30), పాలకుర్తి మండలం(4), ఇతర మండలాలు (30) సీఎంఆర్ చెక్కులను మంజూరు చేపించిన మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలోని పలు ఆస్పత్రిలలో అనారోగ్యంతో చికిత్స పొంది సహాయం కొరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వీరికి ప్రభుత్వం నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేపించారు పై చెక్కులను మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వారి ప్రభుత్వ వ్యక్తిగత సహాయకులు ఆకుల చంద్రశేఖర్ వారికి మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఈ చెక్కులు అందజేశారు.





# తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్

**- నూతన క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ**

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జనవరి 2**
జమ్మికుంట( ఎస్ టీ ఓ ) శాఖ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని స్థానిక ఎస్ టి ఓ కార్యాలయంలో సూపరిండెంట్ కూతాడి ప్రభాకర్ చే టా ప్ర డైరీ క్యాలెండర్ ఆవిష్కరింపజేయమైనది ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ గౌరవాధ్యక్షులు కట్ట నాగభూషణాచారి మాట్లాడుతూ టా ప్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఆర్టీసీ మరియు సింగరేణి కార్మికుల కొరకు పోరాటం చేస్తున్నటువంటి ఏకైక సంస్థ అని తెలిపినారు కేంద్ర ప్రభుత్వం ఎన్పీఎస్ విధానాన్ని రద్దు చేయాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తాను మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు నూతన పి ఆర్ సి ని జూలై 2023 నుండి అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు అమలు చేయకపోవడం సరియైన విధానం కాదని మాట్లాడుతూ వెంటనే అమలు చేస్తూ పెండింగ్లోనున్న నాలుగు డీఏలను తక్షణమే విడుదల చేయాలని కోరినారు ఆర్టీసీ సింగరేణి కార్మికులకు కనీస పెన్షన్ 15 వేల రూపాయలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసినారు కార్యక్రమములో జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగ చంద్రయ్య గౌరవాధ్యక్షులు శీలం మల్లేశం హుజురాబాద్ శాఖ ట్రెజరీ మండల వీరస్వామి నాయకులు మారేపల్లి మొగిలయ్య ముక్క ఐలయ్య మేక మల్ల సుధాకర్ శీలం సారా భద్ర స్వామి ఎండి హసన్ శీలం దేవదాసు ఖాజా మొయినుద్దీన్ బొల్లి సమ్మయ్య కడారి విజయలక్ష్మి మరియు ఎం శ్రీధర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు



# సీఎం, మంత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సత్యనారాయణ...

కరపత్రం శంకరపట్నం జనవరి 2

నూతన సంవత్సరాలను పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి , రాష్ట్ర మంత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినట్లు మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం తెలిపారు. 20 24 పూర్తి చేసుకొని, 25 నూతన ఆంగ్ల సంవత్సరంలోకి అడిగిన సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని, రాష్ట్ర మంత్రులను, ప్రత్యక్షంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఎమ్మెల్యే సత్యనారాయణ తెలిపారు.



# 50 లక్షల నిధులతోని వైకుంఠధామాం అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జనవరి 2**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో గల వైకుంఠధామానికి 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు కమిషనర్ ఎండీ ఆయాజ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాలకవర్గం ఏర్పడినప్పటి నుండి సిసి రోడ్లు గాని, డ్రైనేజీలు గాని, మురికి కాలువలు గాని,శ్మశానవాటికలు గాని, అన్ని రకాలుగ అభివృద్ధి చేశామని వారు తెలిపారు.. అంతేకాకుండా ప్రతి వార్డులో తమ కౌన్సిలర్లు అందరూ నాడు- నేడు అనే విధంగా ప్రతి ఒక్కరూ తమ వార్డుల అభివృద్ధికి ఎంతగానో కృషీ చేశారని వారు తెలిపారు..అనాథ శవాలు గాని,సొంత ఇల్లు లేని వారు గాని, వారి కార్యక్రమాలు పూర్తి అయ్యే వరకు ఇక్కడే అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. అదే విధంగా ప్రైవేటుపరమైన ఈ యొక్క స్మశాన వాటికను మున్సిపల్ వారికి అప్పగించిన డాక్టర్ రాజేశ్వరయ్య ని, చందా విశ్వనాథం ని, ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిని వారు అభినందించారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్ ,స్థానిక కౌన్సిలర్ భోగం సుగుణ. కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్ , గాజుల భాస్కర్ ,బచ్చు శివశంకర్ గారు,దిడ్డి రాము , బీఆర్ఎస్ నాయకులు



# నేషనల్ హైవే పనులను అడ్డుకున్న రైతులు



**కరపత్రం రామగిరి ప్రతినిధి జనవరి 2**
రామగిరి మండలంలోని ఆదివారం పేట భూములలో నేషనల్ హైవే పనుల ను గురువారం రైతులు అడ్డుకున్నారు. నేషనల్ హైవే పనులు త్వరలో ప్రారంభం అవుతున్న క్రమంలో ట్రెంచ్ కొట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో రామగిరి తహసిల్దార్ బోర్కరి రామచంద్రరావు ఆధ్వర్యంలో ఆర్ ఐలు కే మహేష్, రవిశంకర్ లు రామగిరి పోలీసులు వెళ్లగా రైతులు అడ్డుకున్నారు. తమకు నష్టపరిహారం వచ్చేవరకు పనులు జరగనివ్వమని రైతులు అడ్డుకోవడం జరిగింది.

# ప్రతీ ఉద్యోగి కంపెనీ భవిష్యత్ కు ప్రాధాన్యం ఇవ్వాలి

**- పనిగంటలను మెరుగుపరుచుకోవాలి**

**- సింగరేణి ఉద్యోగులకు సీఎండీ ఎన్.బలరామ్ పిలుపు**



**కరపత్రం రామగిరి ప్రతినిధి జనవరి 2,**
సింగరేణిలో పని చేస్తున్న ప్రతీ ఒక్క ఉద్యోగికి సమాజంలో మంచి గౌరవం, గుర్తింపు లభిస్తున్నాయని.. మనల్ని ఉన్నత స్థాయిలో నిలబెడుతున్న సంస్థ భవిష్యతే ప్రతీ ఒక్కరికీ ప్రథమ ప్రాధాన్యం కావాలని సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్ కోసం ప్రతీ ఒక్కరూ తమకు కేటాయించిన 8 గంటల పాటు అంకితభావంతో పనిచేయాలన్నారు. నూతన సంవత్సరం నేపథ్యంలో గురువారం సింగరేణి భవన్ లో ఉద్యోగులందరినీ ఉద్దేశించి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులందరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.కొత్త ఏడాదిలో సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ప్రతీ ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఉద్యోగుల పనితీరుపై పూర్తిస్థాయిలో మదింపు ఉంటుందని, పనిచేసే వారికి తగిన గుర్తింపు, నిర్లక్ష్యంగా ఉండే వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయన్నారు. రక్షణ, నాణ్యతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదక సాధించాలని, ప్రతీ ఒక్కరూ వారికి కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వర్తించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, జీఎం కో ఆర్డినేషన్ ఎస్డి.ఎం.సుభానీ,జీఎం మార్కెటింగ్ రవి ప్రసాద్, సోలార్ జీఎం సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.